వడ్డెరులు ఆర్థికంగా ఎదగాలి: ఎమ్మెల్యే

మౌలాలి డివిజన్‌లోని శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి, ఆగస్టు 18: వడ్డెరులు ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మౌలాలి డివిజన్‌లోని వడ్డెర శ్మశానవాటికలలో మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యేకు నాయకులు వినతి పత్రంఅందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ వడ్డెరలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అధికారులతో శ్మశానవాటికలలో సర్వే చేయించి త్వరలో అభివృద్ధిపనులు చేస్తామన్నారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం ఉపాధ్యక్షుడు కుమార్, మౌలాలి అధ్యక్షుడు నర్సింగరావు, కోశాధికారి రమేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఆరోగ్యశ్రీ సిబ్బంది ప్రతినిధులు

కాప్రా, ఆగస్టు 18:ఆరోగ్యశ్రీ విభాగంలో పనిచేసే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు ఉద్యోగులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఏఎస్‌రావునగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి ఆరోగ్యశ్రీ ఉద్యోగుల ప్రతినిధులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వంతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ సిబ్బంది ఈశ్వరి భాయ్, హరిబాబు, సుమన్, సంధ్యారాణి పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

మున్సిపల్ కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

ఉప్పల్, ఆగస్టు 18:హబ్సిగూడ రవీంద్రనగర్‌లో సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కాలనీలోని సంతోషిమాత సాయిబాబా మందిరంలో పడుకున్న సాయిబాబా విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం చేపట్టారు. ఈమేరకు ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేదపండితులచే పూజా కార్యక్రమాలు, హోమం చేపట్టారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బాబా దర్శనం కల్పిస్తున్నట్లు ఆలయ చైర్మన్ కాంతారెడ్డి తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. అన్నప్రసాద వితరణనిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సమాజంలో పోలీస్ పాత్ర చాలా కీలకం

సిబ్బందితో మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి

ఉప్పల్, ఆగస్టు 18: విధి నిర్వహణలో చిత్తశుద్ధితో పనిచేస్తూ, ప్రజల విశ్వాసం పొందాలని మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి అన్నారు. ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న ఎస్సైలు, ఏఎస్సైలు, సిబ్బందికి ఆదివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్‌రెడ్డి, ఉప్పల్ మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్‌చార్జి సీఐ, ఉప్పల్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మన్మధకుమార్ హాజరైనారు. కార్యక్రమంలో ఎస్సైలు, ఏఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదింటి అమ్మాయి పెండ్లికి ఆర్థిక సాయం

నగదును అమ్మాయికి అందజేస్తున్న మహేందర్ ముదిరాజ్

రామంతాపూర్,ఆగస్టు 18: పేదరికంతో బాధపడుతూ కూతురు వివాహం కోసం ఇబ్బందులు పడుతున్న రామంతాపూర్ ఇంద్రానగర్‌కు చెందిన ఈశ్వర్‌కు రామంతాపూర్ జ్యోతిరావుపూలే సంఘం అధ్యక్షులు మహేందర్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి అనిల్ ఆదివారం అతని ఇంటికి వెళ్లి రూ.10వేల నగదును అందజేశారు. అదే విధంగా వల్లపు శ్రీకాంత్‌యాదవ్ క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమ కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

బోడుప్పల్, ఆగస్టు18: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని స్థానిక ఎంపీ ఈటల రాజేందర్, స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బోడుప్పల్ సాయిభవానీనగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన స్ఫటిక లింగేశ్వర సహిత సీతారామాంజనేయ ఆలయ ప్రతిష్ఠ క్రతువులో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, మేయర్ అజయ్‌యాదవ్, మాజీ మేయర్ బుచ్చిరెడ్డి, స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి,నాయకులు రవిగౌడ్, రాంచంద్రారెడ్డి, ఆలయ ధర్మకర్త రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

స్ఫటిక లింగేశ్వర సహిత సీతారామాంజనేయస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి,నాయకులు

పాపన్నగౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలు,చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి
- పాల్గొన్న గౌడ సంఘం నాయకులు

రామంతాపూర్,ఆగస్టు 18: హబ్సిగూడ డివిజన్ వెంకట్‌రెడ్డినగర్ బస్టాండ్ ఆవరణలో సర్దార్ సర్వా యి పాపన్న గౌడ్ జయంతిని ఆదివారం నిర్వహించారు.ఆయన విగ్రహానికి కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీశ్,బండారు శ్రీవాణి వెంకట్‌రావు పాపన్న గౌడ్ విగ్రహాలకు పూలమాల నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ పాపన్న ఆశయాల సాధనకు కృషి చేయాలనారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాసాచారి,నాయకులు నారాయణదాసు, వెంకన్న గౌడ్, సోమశేఖర్ గౌడ్,బాలకృష్ణగౌడ్,సాయికిరణ్,ఎల్లాచారి,సోమయ్య,మల్లేశ్ గౌడ్,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్: హెచ్‌బీకాలనీలో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కార్పొరేటర్ జే.ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

- **శామీర్‌పేట:**శామీర్‌పేటలో కల్లుగీత కార్మిక సంఘం, గౌడ సంఘం అధ్యక్షుడు దేశం సంతోష్‌గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న చిత్రపటానికి ఆదివారం బాల్‌రాజ్‌గౌడ్, కృష్ణగౌడ్, శ్రీరాములుగౌడ్, ప్రవీణ్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, మురళిగౌడ్, వెంకటేశ్‌గౌడ్, శివాగౌడ్, సాయిగౌడ్, రాజుగౌడ్, ఎండీ ఇర్ఫాన్, నర్వ స్వామియాదవ్‌లు ఘనంగా నివాళులర్పించారు.
- **మల్కాజిగిరి:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి సందర్భంగా మల్కాజిగిరి, నేరేడ్‌మెట్, అల్వాల్‌లలోని ఆయన విగ్రహాలకు కార్పొరేటర్లు సునీతారాముయాదవ్, క్యానం రాజ్యలక్ష్మి, నాయకులు పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐలన్న,కృష్ణమూర్తి,రమేష్,నాగరాజ్,వెంకటేష్‌గౌడ్, రవీందర్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మహేందర్, సుదర్శన్, విజయ్‌గౌడ్, అజయ్, లక్ష్మణ్, శ్రీను, నాగరాజు, శంకర్‌గౌడ్, కొండగౌడ్, సాయి కృష్ణ గౌడ్, శ్రీధర్‌గౌడ్, జైరాంగౌడ్, రాజుగౌడ్, మహేష్‌గౌడ్, లక్ష్మణ్‌రావు గౌడ్, అశోక్‌రెడ్డి, కృష్ణగౌడ్, సీఎల్ యాదగిరి, శేఖర్, నజీర్, రాజయ్య, వెంకన్న,నిర్మల,లావణ్య,లక్ష్మి పాల్గొన్నారు.
- **కీసర:** మండలంలోని పలు గ్రామాల్లో గౌడ సంఘం నేతలు పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.
- **కాప్రా/మల్లాపూర్:** బహుజనుల విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ, ఈసీఐఎల్ చౌరస్తాల్లో నిర్వహించారు. హెచ్‌బీకాలనీలో పాపన్న విగ్రహానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతిసుభాష్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, పాలె పాక అంజయ్య, రామ్ ప్రదీప్, ముత్యం వెంకన్నగౌడ్ తదితరులు హాజరై పూలమాల వేసి నివాళుల్పంచారు. కౌండిన్యగౌడ్ సంక్షేమ సంఘం నాయకులు వెంకన్నగౌడ్, మల్లేష్‌గౌడ్, ఏ కృష్ణగౌడ్, టి. కృష్ణగౌడ్ సురేష్‌గౌడ్, సాయిలు గౌడ్, నవీన్‌గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్ తదితరు లుపాల్గొన్నారు. ఈసీఐఎల్ చౌరస్తాలో పాపన్నగౌడ్ చిత్ర పటానికి పండా ల శివకుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, చక్రపాణిగౌడ్, బాబు గౌడ్, ఆనంద్‌గౌడ్, కిశోర్‌గౌడ్ పాల్గొన్నారు.

మల్కాజిగిరిలోని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్లు సునీతారాము యాదవ్, రాజ్యలక్ష్మి

కీసరలో పాపన్నగౌడ్ జయంతి వేడుకలు



రామంతాపూర్‌లోని వెంకట్‌రెడ్డినగర్‌లో సర్దార్ సర్వాయి పాపన్నకు పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్లు చేతన, శ్రీవాణి.

శామీర్‌పేట చౌరస్తా వద్ద పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కల్లుగీత కార్మిక, గౌడ సంఘం సభ్యులు

వీర్జాదిగూడ: ఉప్పల్‌డిపో వద్ద సర్వాయిపాపన్న జయంతిలో పాల్గొని ప్రసంగింస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

ఘనంగా గడి మైసమ్మ బోనాలు

మేడ్చల్, ఆగస్టు 18 : మేడ్చల్ పట్టణంలో ఆదివారం గడి మైసమ్మ బోనాల పండుగ ఘనంగా జరిగింది. గ్రామ దేవతలకు ఆషాఢ మాసంలో బోనాల పండుగ నిర్వహిస్తుండగా తహల్దారు కార్యాలయ ఆవరణలో కొలువైన గడి మైసమ్మకు మాత్రం శ్రావణమాసంలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఆదివారం బోనాల పండుగ పురస్కరించుకొని, మహిళలు బోనాలు ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. ఉదయం నుంచే అమ్మవారికి దర్శనానికి భక్తులు పోటెత్తారు. రాత్రి సమయంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. అంతకు ముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవాల్లో పాల్గొన్నారు.

మేడ్చల్‌లో గడిమైసమ్మ అమ్మవారి ఆలయానికి బోనాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న మహిళలు

ఘట్‌కేసర్‌లో బోనాలు

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్‌లోని పలు వార్డుల్లో ఆదివారం జరిగిన బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు చేశారు.ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మల్లారెడ్డికి శాలువా,పూలదండలు వేసి పలువురు నాయకులు సన్మానించారు. కొర్రెముల్ మాజీ సర్పంచ్‌లు ఓరుగంటి వెంకటేశ్ గౌడ్,శివకుమార్,ఘట్‌కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మాధవ రెడ్డి,కౌన్సిలర్లు,రైతు సొసైటీ డైరెక్టర్ ధర్మారెడ్డి,మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రమేష్,ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పాల్గొన్న ఎంపీ ఈటల, ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్‌లో ఫలహారం బండి ఊరేగింపును ప్రారంభిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

ఘట్‌కేసర్‌లోని ఆలయంలో స్థానిక నాయకులతో కలిసి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్‌లోని గడిమైసమ్మ అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఉప్పల్‌లో రాఖీ వేడుకలు

హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,ఎంపీ ఈటల

ఎంపీ ఈటల రాజేందర్‌కు రాఖీ కడుతున్న వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి

గవర్నర్ విష్ణుదేవ శర్మకు రాఖీ కడుతున్న కార్పొరేటర్ సునీతాశేఖర్ యాదవ్

మల్కాజిగిరి/రామంతాపూర్/ఉప్పల్, ఆగస్టు 18 : రాఖీ పండుగ పురస్కరించుకొని ఎస్‌జీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుధాకర్ గాందే, సురక్ష భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్‌లోని శిల్పారామం హాల్‌లో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా పలువురు మహిళలతో పాటు గవర్నర్‌కు, ఎంపీ ఈటలకు రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు,మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీతాశేఖర్ యాదవ్,వినాయక్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి రాఖీలు కట్టారు. పలువురు నేతలు గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరివర్ధన్‌రెడ్డి, సాయికిరణ్, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, లోకేష్, సుధాకర్, సుదర్శన్‌రెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భరతనాట్య నృత్య ప్రదర్శనలు

కొండాపూర్, ఆగస్టు 18 : వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో కళాకారుల నృత్య ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల్లో ఆర్ కేఎస్ కళానిలయం నాట్య గురువులు సుందరి రవిచంద్ర శిష్య బృందం ప్రదర్శించిన 'గురు వందన' భరతనాట్య నృత్య ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకుంది. కళాకారులు తన్వి, అధ్యశ్రీ, సహస్ర, ప్రవళిక, వరుని, కావ్య, వైష్ణవి, హరిప్రియ, కీర్తి, అనామిక, నిత్య, ఆశ్రిత, కామాక్షి, రియా, క్యాథెరిన్, ఆరాధ్య తదితరులు పుష్పాంజలి, శ్లోకాలు, మల్లరి, నర్తన గణపతిమ్, నారాయణతే, గరుడ గమన, ఇదిగో భద్రాద్రి, ఒకపరి కొకపరి, ఆత్మ రామ, నగుమోము, మాధవ కేశవా, లక్ష్మీ అష్టకం, తక్కువేమి మనకు అంశాలను ప్రదర్శించి అలరించారు.

పేద బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకార వేతనాలు

మియాపూర్, ఆగస్టు 18 : కామాక్షి బ్రాహ్మణ సంఘం నిజాంపేట శాఖ ఆధ్వర్యంలో 32 మంది నిరుపేద బ్రాహ్మణ విద్యార్థులకు రూ. 6 లక్షల ఉపకార వేతనాలను ఆదివారం పంపిణీ చేశారు. హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డులోని సంఘ ం కార్యాలయంలో పలువురు దాతల తోడ్పాటుతో ఉపకార వేతనాలను అందజేశారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు రాళ్లపల్లి కరుణాకర్, చుండూరు విజయసారథి, సుధాకర్, పారానంది శంకర్, భువనేశ్వరి, రమణి, రామారావు, పాల్గొన్నారు.

మహిళా కార్మికులకు న్యాయం చేయడమే లక్ష్యం

బాలానగర్, ఆగస్టు 18: మహిళా కార్మికులకు న్యాయం చేయడమే తన లక్ష్యమని బీఆర్టీయూ రాష్ట్ర కార్మికనాయకుడు రవిసింగ్ అన్నారు. ఆదివారం గాంధీనగర్‌లోని జీవన్ పాలిమర్స్ పరిశ్రమలో మేనేజ్‌మెంట్ మారిన కారణంగా 24 మంది మహిళా కార్మికులకు జీతాలు ఇవ్వ లేదు. దాంతో కార్మికులు బీఆర్టీయూ నాయకుడు రవిసింగ్‌ను కలిసి తమ గోడును తెలియజేశారు. స్పందించిన రవిసింగ్ కంపెనీ కొత్త, పాత మేనేజ్‌మెంట్‌లను కలిశారు. యాజమాన్యం స్పందించి ముందుగా ఒక నెల జీతం ఇచ్చి వారంలో మరో నెల జీతం చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ఈ సందర్భంగా రవిసింగ్ మాట్లాడుతూ బీఆర్‌టీయూ కార్మికుల పక్షాన నిలిచి తగిన న్యాయం చేస్తున్నదన్నారు.

కార్మికులకు వేతనం అందజేస్తున్న బీఆర్టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు రవిసింగ్

రా చెరువు అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి



మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన మేయర్ అజయ్‌యాదవ్, కార్పొరేటర్ కల్యాణ్‌కుమార్ తదితరులు.

బోడుప్పల్, ఆగస్టు18: రా చెరువు సుందరీకరణ, అభివృద్ధికి నిధులు కేటాయించాలని రాష్ట్ర ఐటీశాఖమంత్రి, మేడ్చల్ మల్కాజిగిరి ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఆదివారం బోడుప్పల్ మేయర్ అజయ్‌యాదవ్ కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్‌బాబు హెచ్ఎండీఏ నుంచి నిధులు సమకూరేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు మేయర్ అజయ్‌యాదవ్ తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మేడ్చల్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్, కార్పొరేటర్ కల్యాణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

బోడుప్పల్ కార్పొరేషన్‌ను రాష్ట్రంలోనే ఆదర్శకార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతానని మేయర్ అజయ్‌యాదవ్ అన్నారు.ఆదివారం నగరపరిధిలోని 12వ డివిజన్ ఇందిరా నగర్ కాలనీలో రూ.6లక్షల నిధులతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ కల్యాణ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో లోకేశ్, వెంకటేశ్ యాదవ్, జానీయాదవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

బాలుడి మృతదేహం లభ్యం

శామీర్‌పేట,ఆగస్టు 18: శామీర్‌పేట చెరువులో బాలుడి మృతదేహం లభ్యమైంది. సిద్దిపేట జిల్లా ములుగుకు చెందిన భానుప్రియ తన ఇద్దరు పిల్లలతో శామీర్‌పేటలో దూకి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. శనివారం రాత్రి తల్లి భానుప్రియతో పాటు కూతురు ధీక్ష మృతదేహాలు లభ్యంకాగా కుమారుడు వేదాంశ ఆనంద్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం తెల్లవారు జామున చెరువులో బాలుడి మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

నేడు శివాలయ ముఖద్వారా నిర్మాణానికి భూమి పూజ

శామీర్‌పేట, ఆగస్టు 18: మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రిలోని అక్కన్న మాదన్న శ్రీవిష్ణు శివాలయ ముఖద్వారం (గాలిగోపురం) నిర్మాణ పనులకు శ్రీ మదనానంద సరస్వతీ పీఠాదీశ్వరులు శ్రీమాధవానంద సరస్వతీ స్వామి చేతుల మీదుగా సోమవారం తెల్లవారు జామున 4:11 గంటలకు భూమి పూజ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

ప్రశాంతంగా పోలింగ్

కాప్రా, ఆగస్టు 18: రాష్ట్ర పద్మశాలిసంఘం అధ్యక్ష పదవికి ఆదివారం ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. అధ్యక్షపదవి కోసం సిద్దిపేటకు చెందిన బూర మల్లేశం, మల్కాజిగిరికి చెందిన వల్లకాటి రాజ్‌కుమార్ పోటీ పడుతున్నారు. మల్కాజిగిరి, కాప్రా ప్రాంతాల్లో నివసించే పద్మశాలీలకు సంబంధించిన పోలింగ్ కేంద్రం ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని మార్కండేయనగర్‌లోని కాప్రా పద్మశాలి సంఘం భవనంలో ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా సాయంత్రం 4 గంటలవరకు పోలింగ్ సాగింది. కౌంటింగ్ సోమవారం జరుగనుంది. పోటాపోటీగా జరిగిన ఈ ఎన్నికల్లో విజయం ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సిందే.

కీసరగుట్టలో నేడు మహాన్యాస రుద్రాభిషేకం

కీసర,ఆగస్టు18: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి సోమవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ తెలిపారు.

అక్రమ నిర్మాణాలు సీజ్

అక్రమ నిర్మాణాల సీజ్ చేసిన దృశ్యం

మల్కాజిగిరి, ఆగస్టు 18: అక్రమ నిర్మాణాలను సర్కిల్ అధికారులు సీజ్ చేస్తున్నారు. ఆదివారం అల్వాల్ సర్కిల్ ఓల్డ్ అల్వాల్‌లో అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలను గుర్తించి సీజ్ చేశారు. గత కొన్ని రోజులుగా సర్కిల్ పరిధిలో దాదాపు నాలుగు అక్రమ నిర్మాణాలను సీజ్ చేశారు. ఇప్పటికే అక్రమంగా నిర్మించిన భవనాలకు నోటీసులు జారీ చేశారు. భవనాలకు సంబంధించిన అనుమతులను పరిశీలించడానికి పత్రాలను సిద్ధంగా ఉంచాలని అధికారులు అప్పటికే యజమానులను కోరారు.